క్లుప్తంగా

డిగ్రీలో 8మంది మాల్ ప్రాక్టీస్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలో వివిధ పరీక్ష కేంద్రాల్లో 8మందిని మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ తిరుమలాదేవి తెలిపారు. హనుమకొండలోని వాగ్దేవి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును వారు పరిశీలించారు.

తనుశ్రీకి బంగారు పతకం

హసన్‌పర్తి: జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీల్లో 66వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన శీలం తనుశ్రీ బంగారు పతకం సాధించింది. ఇటీవల నగరంలోని జేఎన్ఎస్ మైదానంలో జరిగిన అండర్ -17 బాలిక విభాగంలో తనుశ్రీ పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 23నుంచి 25వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు తనుశ్రీ అర్హత సాధించినట్లు ఎస్‌ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పింగిలి శివకుమారి తెలిపారు.

బాక్సింగ్‌లో కివీ విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్: ఇటీవల వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో హనుమకొండ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కరీమాబాద్‌లోని కివీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాయింట్ ఫైట్, మ్యూజికల్ ఫామ్ విభాగంలో నిక్‌లేశ్వర్, సాయిచరణ్, రామ్ భరద్వాజ్, వరుణ్, ఆకాశ్, రిష్విత్, సోనమ్, విష్ణు, యోజిత్, వరుణ్, సంజయ్, భరత్, అశ్విక్, సాయి పాల్గొని ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది.

బేస్‌బాల్ పోటీల్లో..

వరంగల్: తొర్రూర్‌లో ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ -17 బేస్‌బాల్ పోటీల్లో పతకాలు సాధించిన సుందరయ్యనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం వై.మంజుల, ఎస్‌ఎంసీ చైర్మన్ సుదర్శన్, పీఈటీ పూజారి అశోక్‌బాబు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పీ.వంశీ, బీ.సాత్విక్, కే.రవళి, నేహా కీలకపాత్ర పోషించారని హెచ్‌ఎం తెలిపారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యశోదమ్మ, శ్రీలత, సత్యనారాయణ, వాణి ఉన్నారు.

టీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మగ్గిడి దర్గాస్వామి

హన్మకొండ: తెలంగాణ మాల పోరాట సమితి (టీఎంపీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మగ్గిడి దర్గాస్వామిని నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా దర్గాస్వామి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మెడికేర్‌లో అరుదైన చికిత్స

కాజీపేట రూరల్: వరంగల్ హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో వైద్య కళాశాల మెడికేర్ జనరల్ ఆస్పత్రిలో వైద్యులు శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి వృద్ధురాలి కడుపులో నుంచి ఏడున్నర కిలోల కణితిని తొలగించారు. ఈమేరకు ఆస్పత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నప్పరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బిల్లా మహేందర్‌రెడ్డి శుక్రవారం వివరాలు వెల్లడించారు. వరంగల్ కాశిబుగ్గకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు తీవ్ర కడుపునొప్పితో ఈనెల 19వ తేదీన ఆస్పత్రిలో చేరగా, ఓపెన్ సర్జరీ ద్వారా ఆమె కడుపులోని కణితిని వైద్యులు తొలగించారు.

తోపుడు బండి బహూకరణ

వరంగల్ చౌరస్తా: నిరుపేద మహిళ సమ్మక్కకు ఉపాధి కోసం కాంగ్రెస్ నాయకుడు చిట్టిమళ్ల రమేష్‌బాబు తోపుడు బండిని శుక్రవారం బహూకరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తనకు తోపుడు బండి కావాలని ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖను సమ్మక్క కోరారు. ఈమేరకు సదరు మహిళకు తోపుడు బండి అందజేశారు. కార్యక్రమంలో కుర్మిల్ల సంపత్, శ్రీరామోజు ప్రభాకర్ చారి, వడ్లకొండ ప్రవళిక, జలంధర్, తోపిటి శోభన్, కొండా అచ్యుత్, వలబోజు శ్రీనివాసచారి, మారోజు హరీష్, రేఖ, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

సరుకుల అందజేత

మడికొండ: మడికొండ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్.. పేద మహిళకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మహిళకు నెలకు సరిపడా బియ్యం, నూనె, పప్పులు, ఉప్పు, ఇతర వస్తువులను అందజేశారు. ఈమేరకు ఆయనను గ్రామస్తులు అభినందించారు.

మహిళలకు చీరల పంపిణీ

హసన్‌పర్తి: 65వ డివిజన్ ఎల్లాపురంలో ఆదరణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతులకు శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు కనకం కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ప్రేమ్‌జిత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదలకు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ అశోక్, షాలోమ్‌కుమార్, పీవీ.రత్నం, ఆనందం, రవిపాల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలోని ప్రభుత్వ బీఈడీ కళాశాలలో..



ఏవీవీ పాఠశాలలో గణిత చార్ట్‌ల ప్రదర్శన



హంటర్‌రోడ్డులోని రీజనల్ సైన్స్ సెంటర్‌లో..



ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శుక్రవారం నగర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు గణిత శాస్త్ర ఎగ్జిబిట్లు, చార్ట్‌లను ప్రదర్శించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎస్సీఆర్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



కాశిబుగ్గ: బాలజ్యోతి హైస్కూల్‌లో..



కేయూసీ రోడ్డులోని ఏకశిల హైస్కూల్‌లో..



వరంగల్ శంభునిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



రామానుజన్‌కు నివాళులర్పిస్తున్న సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ సిబ్బంది



బాలసముద్రంలోని శ్రీనివాస్ గురుకుల్ హైస్కూల్‌లో ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



హనుమకొండలోని హనుమాన్‌నగర్ -1లో..

కుల వ్యవస్థ నిర్మూలనకు ఉద్యమించాలి



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పోరాట స్ఫూర్తితో కుల వ్యవస్థ నిర్మూలనకు విద్యార్థిలోకం ఉద్యమించాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పీడీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు పిలుపునిచ్చారు. సామాజిక విప్లవకారుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ కుల వ్యవస్థ రద్దు, ఉచిత విద్య, వైద్యం సాధనకు డిమాండ్ చేస్తూ ఈనెల 6నుంచి (వర్ధంతి) ఈనెలాఖరు వరకు స్ఫూర్తి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అంబేడ్కర్ స్ఫూర్తి సభను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో హరీష్, నాగేంద్రచారి, లక్ష్మణ్, శివ, శ్వేత, వర్ష, పద్మ, స్నేహలత, రాజేష్, సంపత్, అన్వేష్, ప్రమోద్, అనూష, సురేష్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

‘అధ్యాపకుల చట్టం’ తీసుకురావాలి

హన్మకొండ: న్యాయవాద సంక్షేమ నిధి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం చట్టం మాదిరిగా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే అధ్యాపకులకు పార్లమెంట్ ద్వారా ప్రత్యేకంగా సంక్షేమ చట్టం తీసుకురావాలని మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజు, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, నాయకులు శోభన్, నయీం, చింతల యాదగిరి, కార్పొరేటర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ఆ భూములను కార్మికులకు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆరెల్లి కృష్ణ

ఖిలా వరంగల్: అజంజాహి మిల్లు భూములను కార్మికుల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నేత ఆరెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డు జన్మభూమి జంక్షన్ రోడ్డులోని అన్నపూర్ణ కల్యాణ మండపంలో న్యూడెమోక్రసీ నేత బాలరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో కృష్ణ మాట్లాడారు. అజంజాహి భూములను అందులో పనిచేసిన కార్మికులకు ఇవ్వాలని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని గుర్తుచేశారు. మిల్లు భూముల్లో నూతన కలెక్టరేట్ నిర్మాణానికి ఆరు ఎకరాల స్థలం పోగా, ఇంకా 18నుంచి 22ఎకరాల వరకు భూమి ఖాళీగా ఉంటుందని చెప్పారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, బండి కోటేశ్వర్‌రావు, రాజేందర్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గంలో అందరూ పయనించాలి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లేబర్ కమిషనర్లు



కేక్ కట్ చేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

కాజీపేట రూరల్: ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని హనుమకొండ డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేష్‌బాబు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ప్రసాద్ అన్నారు. కాజీపేట రైల్వే చిల్డ్రన్స్ పార్కులో షెడ్యూల్ కులాల హక్కుల అభివృద్ధి సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్ అధ్యక్షతన శుక్రవారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. అనంతరం పేదలకు చీరలు, బ్లాంకెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.

కోర్టులో ప్రీక్రిస్మస్ వేడుకలు

వరంగల్ లీగల్: జిల్లా కోర్టు ప్రాంగణంలోని అంబేడ్కర్ బార్ అసోసియేషన్ హాల్‌లో వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలుకుర్తి ఆనంద్‌మోహన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం, కోర్టులో పనిచేస్తున్న శానిటరీ సిబ్బంది, బార్ బాయ్స్‌కు సీనియర్ న్యాయవాది జన్ను జీవరత్నం, బార్ అసోసియేషన్ మాజీ ఈసీ మెంబర్ పిల్లి కార్తీక్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్ బైరపాక జయకర్, ఏజీపీ జన్ను ఆనంద్, జన్ను జీవరత్నం, వరంగల్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పూస శ్రీనివాస్, కోశాధికారి అమృతరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో..

హసన్‌పర్తి: 56వ డివిజన్ గోపాలపురంలోని కేంబ్రిడ్జి మాంటిస్సోరి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంటాక్లాజ్, ఏంజిల్ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం తాబేటి శ్రావణి, డైరెక్టర్ వంశీకృష్ణ, ఉపాధ్యాయులు రజనీ, బాలాజీ, రమ్య, సంగీత, సరిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

‘ఏకశిల’లో..

హన్మకొండ: రెడ్డికాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ హైస్కూల్‌లో శుక్రవారం ప్రీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంతక్లాజ్, ఎంజిల్ వేషధారణలో హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతిరెడ్డి, స్కూల్ వైస్ ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి, ఉపాధ్యాయులు శోభ, పావని, సుమ, హరినాథ్ పాల్గొన్నారు.



హసన్‌పర్తి: వివిధ వేషధారణలో చిన్నారులు



హన్మకొండ: కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

వరంగల్ క్రైం: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనదారులు ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు సెకండ్ క్లాస్ కోర్టులో జరగనున్న లోక్ అదాలత్‌కు హాజరు కావాలని హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారు ఆధార్‌కార్డుతో పాటు వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో, మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారు పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని కోరారు.

రామన్నపేట: డ్రంకెడ్ డ్రైవ్‌లో, మైనర్ డ్రైవింగ్ కేసులో సీజ్ అయిన వాహనాలను ఈనెల 26నుంచి 30వ తేదీ వరకు హనుమకొండ సెకండ్ క్లాస్ కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్‌కు హాజరై కేసులను తొలగించుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ వెంకన్న తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్, వెహికల్ ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోవాలని చెప్పారు. మైనర్ డ్రైవింగ్ కేసులు ఉన్న వారు బర్త్ సర్టిఫికెట్, టెన్త్ మెమో తీసుకొని రావాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్



వాల్య

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఎకనామిక్స్ విభాగం పరిశోధకుడు లూనావత్ వాల్యకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎకనామిక్ ఇనిక్వాలిటీ అండ్ పావర్టీ అమాంగ్ ట్రైబ్స్ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి లూనావత్ వాల్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఎకనామిక్స్ విభాగం ప్రొఫెసర్ సురేషలాల్ పర్యవేక్షణలో లూనావత్ వాల్య తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ప్రదీప్‌శ్రావణ్ గజ్జెలకు డాక్టరేట్



ప్రదీప్‌శ్రావణ్

కేయూలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధకుడు ప్రదీప్‌శ్రావణ్ గజ్జెలకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ది ఇంపాక్ట్ ఆఫ్ గ్రామజ్యోతి స్కీమ్ ఆన్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ గ్రామ పంచాయతీస్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి ప్రదీప్‌శ్రావణ్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో ప్రదీప్‌శ్రావణ్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు

సంక్షిప్తంగా

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శన

విద్యారణ్యపురి: హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎండీ.అబ్దుల్‌హై, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. అలాగే ఉన్నతి జిల్లా టీం సందర్శించింది. ఉన్నతి అమలును పరిశీలించారు.

మెట్టుగుట్టపై ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

మడికొండ: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కాజీపేట మండలం మడికొండలో మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ శేషుభారతి తెలిపారు.

ఆటో కార్మికులకు శాపం

హసన్‌పర్తి: ఉచిత బస్సు ప్రయాణం.. ఆటో కార్మికులకు శాపంగా మారిందని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 56వ డివిజన్ గోపాలపురం కల్లు మండవా అడ్డా ఆటో స్టాండ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లారం సంపత్, సీఐటీయూ వెస్ట్ కమిటీ సభ్యులు కుక్కమూడి రవీందర్, ఆటో అడ్డా నూతన అధ్యక్షుడు ఇమ్మడి సుధాకర్, సభ్యులు పాల్గొన్నారు.

గణితంపై పట్టు సాధించాలి

హన్మకొండ అర్బన్: విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని కేయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ మల్లారెడ్డి సూచించారు. నగరంలోని వడ్డెపల్లిలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో గణిత శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గణిత శాస్త్ర దినోత్సం వేడుకల్లో మల్లారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, గణిత విభాగాధిపతి మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

హన్మకొండ: చిరుధాన్యాలు ఆరోగ్యానికి వరప్రదాయని అని, వ్యాధుల బారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో దోహదపడతాయని మిల్లెట్ కుకింగ్ ఎక్స్‌పర్ట్ కుసుమ కవిత అన్నారు. హనుమకొండలోని శ్రీనగర్ కాలనీలో చిరుధాన్యాల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యవాణి, సౌజన్య, పద్మ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

కాశిబుగ్గ: కనక దుర్గామాత దేవాలయ ప్రాంగణంలో శరత్ మాక్స్‌విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్, సిబ్బంది మల్లయ్య, అంశాల్, నవీన్, అజయ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు

కాశిబుగ్గ: ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందిన భారీ చిత్రం ‘సలార్’ శుక్రవారం విడుదలైంది. ఉదయం షో నుంచే హిట్ టాక్ రావడంతో ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు అంబరాన్నంటాయి. నగరంలోని వెంకట్రామ థియేటర్ వద్ద వరంగల్ ప్రభాస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు భైరి అఖిల్ ఆధ్వర్యంలో మహేష్‌బాబు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు గందె నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కాశిబుగ్గ: బలమైన విప్లవోద్యమ నిర్మాణ కోసం జరగనున్న విప్లవ పార్టీల విలీన మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు శివనగర్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మైదం పాణి, బొట్ల రాకేష్, మోహన్, నరసింహరావు, రాజయ్య, వెంకటయ్య, చంటి, చిన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ జోన్‌గా ప్రకటించాలి

వరంగల్ చౌరస్తా: హంటర్ రోడ్డు భద్రకాళి బండ్ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా ప్రకటించాలని భద్రకాళి ట్యాంక్ బండ్ ఏరియా అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోరారు. మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో కలిసి కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాద మృతులకు నివాళి

హన్మకొండ: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన వారికి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సభ్యులు నివాళులర్పించారు.

రంగనాథస్వామి ఆలయంలో పూజలు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు.

బీజేపీని ప్రజలు తరిమి కొడతారు



నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు



ఖిలా వరంగల్: ధర్నా చేస్తున్న నాయకులు

హన్మకొండ: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని దేశ ప్రజలు తరిమి కొడతారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులపై నిషేధం ఎత్తివేయాలి

ఖిలా వరంగల్: పార్లమెంట్ సభ్యులపై విధించిన నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని, పార్లమెంట్‌పై జరిగిన ఘటన మీద సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి షేక్‌బాషుమియా, న్యూడెమోక్రసీ నేత బండి కోటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. వామపక్షాల పార్టీల పిలుపు మేరకు వరంగల్ అండర్ బ్రిడ్జి బస్టాప్ జంక్షన్‌లో వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం శివనగర్ తమ్మెర భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలను మోదీ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచి వేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ, ఏఐఎస్ఎఫ్, పీవైఎల్ నాయకులు పాల్గొన్నారు.



హన్మకొండ: రోడ్డుపై బైఠాయించిన నాయకులు

ఎంపీల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ నిరసన

హన్మకొండ: పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీ ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అశోక జంక్షన్‌లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేశారు. ప్రజాస్వామ్యంపై మోదీ సర్కార్ దాడి చేయడం అమానుషమంటూ నినాదాలు చేశారు. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, పోతుల శ్రీమాన్, విజయశ్రీరజాలీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంకసరళ, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ బొమ్మతి విక్రమ్, నాయకులు రజాలీ, రాజు, రమేష్, రహమున్నీసా బేగం, సంపత్, మేరీ పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న వినీల

కాజీపేట: మహిళలతో పాటు బాలికల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని కేసు వర్కర్ వినీల అన్నారు. కాజీపేట పట్టణంలో మహిళా సంఘాల సభ్యులకు సఖి వన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విడిపోయే ఆలోచనల్లో ఉన్న భార్యభర్తలకు కౌన్సెలింగ్, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, తదితర సమస్యలకు సఖి సెంటర్‌లో ఉచిత సేవలు లభిస్తాయని చెప్పారు. బాధిత మహిళలు, బాలికలు 181 లేదా 0870 2452112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరుణ, ఏపీఎం రాజ్‌కుమార్, సీఓ శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కష్టపడి చదవాలి

హన్మకొండ / కాజీపేట అర్బన్: ఆశయ సాధనకు ఇష్టపడి చదవాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్త సూచించారు. సుబేదారిలోని బాలికల బాలసదన్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని చెప్పారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి మధురిమ, సీడబ్ల్యూసీ సభ్యుడు పరికి సుధాకర్, రాజేంద్రప్రసాద్, డీసీపీఓ సంతోష్‌కుమార్, పీఓలు ప్రవీణ్‌కుమార్, మౌనిక, కళ్యాణి, రజిత, మాధవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త

వైభవంగా అయ్యప్ప పడిపూజ



హన్మకొండ: పూజలో వినయ్‌భాస్కర్, భక్తులు



ఖిలా వరంగల్: సీతారామ కల్యాణ మండపంలో..

హన్మకొండ: నగర వ్యాప్తంగా అయ్యప్ప పడిపూజను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. హనుమకొండ గోపాల్‌పూర్‌లో చిల్ అండ్ థ్రిల్‌లో చెలిమల్ల సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజా నిర్వహించారు. గురుస్వాములు ఓగుల శ్రీనివాస్, గున్నా నరసింహారావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పడిపూజా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, సోదా కిరణ్, నర్సింగ్, భక్తులు కొల్ల శరత్ చంద్రా రెడ్డి, రోహిత్ రెడ్డి, సతీష్, అరవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ శివనగర్‌లో..

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి కల్యాణ మండపంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షుడు గురుస్వామి బత్తిని సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పీఠంపై గణపతి, లక్ష్మి, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్పొరేటర్ కుమారస్వామి, బీజేపీ నేత కుసుమ సతీష్, బత్తుల సత్యం, బత్తిని సతీష్‌గౌడ్, బైరి శ్యామ్, మంచాల కృష్ణమూర్తి, రాణి పాల్గొన్నారు.